

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట





మంగళవారం, మే 5, 2026 పేజీలు :5


# ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పేదల కళ్ళల్లో ఆనందం

## రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక మరియు పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు





**చిన్నంబావి ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి)**

చిన్నంబావి మండలంలోని బడికెల జయమ్మ, సాజిదా మక్బులు, ఆసియా రఫీ ఇళ్లకు మంత్రి రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశం నిర్వహించారు. అనంతరం వారికి నూతన వస్త్రాలు అందజేసి శాలువాతో సన్మానించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ---

“పేదల సొంతింటి కలను నిజం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం. ముఖ్యమంత్రి

## పిపిసి కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు

# వేగవంతం చేయాలి

-మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలు

- హమాలి, రవాణా ఏర్పాట్లు సమర్థవంతంగా ఉండాలని సూచనలు




మహబూబ్‌నగర్, మే 4 (ప్రజా జ్యోతి బ్యూరో): పిపిసి కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. హమాలి, రవాణా ఏర్పాట్లు సమర్థవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొనగా, మహబూబ్‌నగర్ కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాలకు మొత్తం 21.34 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం చేరగా, ఇప్పటి వరకు 13.32 లక్షల మెట్రిక్

## ప్రజల నమ్మకానికి ప్రతిబింబం

# ప్రజావాణి

- ఎస్పీ జానకి - వినతులపై తక్షణ చర్యలకు ఆదేశాలు
- బాధితులకు త్వరిత న్యాయం లక్ష్యం



# పునరావాసానికి పూర్తి సహకారం



నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జనజీవన స్రవంతిలోకి వచ్చిన మాజీ మావోయిస్టులకు నిత్యవసర సరుకులు అందించిన ఎస్పీ

# ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పేదల కళ్ళల్లో ఆనందం

రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా వేలాది కుటుంబాలకు గృహ సౌకర్యం అందుతోంది. ఇది సామాన్య ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచే చారిత్రాత్మక నిర్ణయం" అని పేర్కొన్నారు.లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ---
"ఏళ్ల తరబడి ఎదురుచూసిన మా సొంతింటి కల ఈ పథకం వల్లే నెరవేరింది. ప్రభుత్వానికి మా కృతజ్ఞతలు" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీ రామస్వామి, ఉప సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగా బీచుపల్లి యాదవ్, మాజీ మార్కెట్ చైర్మన్ రామచంద్ర రెడ్డి, మాజీ జెడ్పిటిసి కృష్ణ ప్రసాద్, శ్రీలత రెడ్డి, చంద్రశేఖర్ యాదవ్, తేజారెడ్డి, నరసింహ రెడ్డి, జ్యోతిగౌడ్, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు భారీగా పాల్గొన్నారు.
6,06,,0062కొప్పునూర్ గ్రామంలో పేదల సొంతింటి కల సాకారమైంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద నిర్మించిన నూతన గృహాలను రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక మరియు పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు లబ్ధిదారులతో కలిసి ఘనంగా ప్రారంభించారు.గ్రామ సర్పంచ్ వడ్డెమాన్ బిచ్చన్న లబ్ధిదారులు

# పునరావాసానికి పూర్తి సహకారం

నారాయణపేట జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సమాజంలో శాంతి, భద్రతలను బలోపేతం చేయడంలో భాగంగా జనజీవన స్రవంతిలోకి వచ్చిన మాజీ మావోయిస్టులతో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఐపీఎస్ఎస్పీ కార్యాలయంలో మాట్లాడారు.

2018 సంవత్సరం సెప్టెంబర్ నెలలో మక్తల్ మండలం, జక్లేర్ గ్రామానికి చెందిన అనిల్ కుమార్ ఏ భగత్ సింగ్ వయస్సు 29 సం. భార్య గద్వాల కు చెందిన భవాని అలియాస్ సుగుణ వయస్సు 27 సం. లు మావోయిస్టు దళంలో చేరి చత్తీస్ గడ్ అడవుల్లో ఉండి, అక్కడే వివాహం చేసుకుని జీవనం సాగించారు. అనంతరం ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో, మార్చి 03, 2026 న హైదరాబాద్‌లోని డిజిపి కార్యాలయంలో మాజీ డిజిపి శివధర్ రెడ్డి ఆధ్వర్యంలో లొంగిపోయి, జనజీవన స్రవంతిలోకి చేరారు.

ఈ నేపథ్యంలో నేడు వారు నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు వారికి ఒక నెలకు సరిపడా అవసరమైన నిత్యావసర సరుకులను క్వింటాల్ (బియ్యం, వంట పాత్రలు,కుక్కర్) అందజేశారు. అలాగే వారు భవిష్యత్తులో చేయాలనుకుంటున్న ఉపాధి, జీవన మార్గం గురించి ఆలోచించుకుని, ఒక నెల తర్వాత మళ్లీ కలవాలని సూచించారు. వారి పునరావాసానికి పోలీస్ శాఖ తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ మాట్లాడుతూ...
మావోయిస్టు దళాన్ని విడిచి జనజీవన స్రవంతిలోకి రావడం మంచి నిర్ణయమని, ఇకపై సమాజంతో కలిసిమెలిసి జీవిస్తూ ప్రజలకు సేవ



చేయాలని సూచించారు. సమాజంలో ఉన్న సమస్యలైన బాల్యవివాహాలు, బాల కార్మిక వ్యవస్థ వంటి అనర్థాలను అరికట్టడంలో తమ వంతు పాత్ర పోషించాలని కోరారు.
అలాగే బీద ప్రజలకు సహాయం చేయడం, కుటుంబ సభ్యులతో సఖ్యతగా జీవించడం ద్వారా సమాజంలో ఆదర్శంగా నిలవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (డి ఏ ఆర్ )ఎం.డి. రియాజ్ హుల్ హక్, ఎస్బి ఎస్ఐ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల నమ్మకానికి ప్రతిబింబం

# ప్రజావాణి

మహబూబ్‌నగర్, మే 4 (ప్రజా జ్యోతి బ్యూరో): ప్రజావాణి కార్యక్రమం ప్రజల నమ్మకానికి ప్రతిబింబమని జిల్లా ఎస్పీ దరావత్ జానకి తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల వినతులను ఆమె స్వయంగా స్వీకరించి శ్రద్ధగా విన్నారు. ప్రజలు తమ సమస్యలను వివరించగా, వాటిని పరిశీలించిన ఎస్పీ సంబంధిత అధికారులతో వెంటనే ఫోన్ ద్వారా మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఫిర్యాదును ప్రాముఖ్యతతో తీసుకుని బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారమే పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని ఈ సందర్భంగా ఎస్పీ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, "ప్రజావాణి అనేది సమస్యలను వినడానికి మాత్రమే కాకుండా, వాటికి వెంటనే పరిష్కారం చూపే బాధ్యతాయుత వేదిక. ప్రతి ఫిర్యాదు వెనుక ఒక కుటుంబం, ఒక నమ్మకం ఉంటుంది. ఆ నమ్మకాన్ని నిలబెట్టడం పోలీసుల కర్తవ్యం" అని పేర్కొన్నారు.

# గుండెపోటు వచ్చిన వ్యక్తిని కాపాడిన బాలనగర్ ఎస్ఐ లెనిన్

### ప్రభుత్వ హాస్పిటల్ కి తరలింపు



**బాలనగర్ మే 4**
బాలానగర్ మండల కేంద్రంలో మానవత్వం మళ్లీ పరిమళించింది. స్థానిక ఎస్బిఐ బ్యాంకు ముందు చిన్న రేవల్లి గ్రామానికి చెందిన ఎల్లారెడ్డి (60) గుండెపోటుకు గురై అక్కడి బెంచ్‌పై అపస్మారక స్థితిలో పడిపోయాడు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న ఎస్సై లెనిన్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని సమయస్ఫూర్తితో సిపిఆర్ నిర్వహించారు. అనంతరం కానిస్టేబుళ్లు రాము, రఘుతో కలిసి ఎల్లారెడ్డిని తన చేతులతో ఎత్తుకొని అంబులెన్స్‌లోకి చేర్చి, షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గతంలో కూడా మోతీ ఘనపూర్ గ్రామంలో ఓ అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించి ప్రశంసలు పొందారు. ఇలాంటి ఘటనలు జరిగిన వెంటనే స్పందించి ప్రాణరక్షణకు కృషి చేసిన ఎస్సై లెనిన్ చర్యలను స్థానికులు ప్రశంసిస్తూ.. ఆయన మానవత్వాన్ని చాటారని అభినందించారు. ఫోటో రైటర్ వృద్ధుడిని తీసుకెళుతున్న దృశ్య

## బీరప్ప పండుగ ఘనంగా నిర్వహణ



మహబూబ్ నగర్
మే 4 చౌదర్‌పల్లి గ్రామంలో కురువ సోదరుల ఆరాధ్య దైవం బీరప్ప స్వామి పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బీరప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కురువ సోదరులకు శు భాకాంక్షలు తెలియజేసి, వారి ఐక్యతను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రంగయ్య, నాయకులు గోవింద్ యాదవ్, భీమయ్య, మచ్చుందర్, దయానంద్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### పిపిసి కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు

# వేగవంతం చేయాలి

టన్నుల వరి కొనుగోలు చేసినట్లు తెలిపారు. మిగిలిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలని ఆదేశించారు. అకస్మాత్తుగా కురిసిన వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. రైతులకు వాతావరణ హెచ్చరికలను నిరంతరం అందించాలని, జిల్లా స్థాయిలో తగినంత టార్పాలిన్‌లు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఉదయం, సాయంత్రం వేళల్లో కొనుగోళ్లు నిర్వహించాలని సూచించారు. మెరుపులు, వర్షాల సమయంలో రైతులు కరెంట్ స్తంభాలు, పెద్ద చెట్లకు దూరంగా ఉండాలని హెచ్చరించారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి : కలెక్టర్


వి.సి అనంతరం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా వ్యవసాయ, డి.ఆర్.డి.ఏ, పౌర సరఫరాల, కోపరేటివ్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం నిర్ణీత తేమ శాతం వచ్చిన వెంటనే తూకం వేసి కొనుగోలు చేసి, ట్యాగ్ చేసిన మిల్లులకు తరలించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా షెడ్లు, తాగునీరు వంటి సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున టార్పాలిన్ కవర్లను సమృద్ధిగా ఉంచి, రైతులు తెచ్చిన ధాన్యం చెడిపోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు అనంతరం ట్రాక్ షీట్ వెంటనే జనరేట్ చేసి మిల్లులకు త్వరగా పంపించేలా చర్యలు తీసుకోవాలని, ట్యాబ్ ఎంట్రీలను వెంటనే పూర్తి చేసి రైతులకు చెల్లింపులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్, డి.ఎం. రవి నాయక్, డి.ఆర్.డి.ఓ నర్సింహులు, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్, డి.సి.ఓ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# డిసిసి బ్యాంకు మేనేజర్ వేధింపులు ఆపి నాకు న్యాయం చేయండి

**నారాయణపేట ప్రతినిధి మే 04 ప్రజా జ్యోతి**

నారాయణపేట మండలం కోటకొండ గ్రామానికి చెందిన చుక్క ఆశప్ప అనే వ్యక్తి డిసిసి బ్యాంకు మేనేజర్ వేధింపులు ఆపి తనకు పూర్తిస్థాయి న్యాయం చేయాలని నారాయణపేట కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను వినతి పత్రాన్ని ఇచ్చారు, బాధితుడు చుక్క ఆశప్ప మాట్లాడుతూ 24 11 2016 సంవత్సరం లో డిసిసి బ్యాంకు నారాయణపేట శాఖలో 2 లక్షల 55000 లోన్ తీసుకోవడం జరిగిందన్నారు, ఇప్పటివరకు 4,50,000 తిరిగి చెల్లించడం జరిగింది. అయినా బ్యాంకు మేనేజర్ ఇంకా 1,20,000 కట్టాలని చెప్పి వేధింపులకు గురిచేయడమే కాదు ఇంటికొచ్చి బెదిరిస్తున్నాడని వాపోయాడు, లేకపోతే షూరిటీగా ఉన్న భూమిని వేలం వేస్తానని బెదిరిస్తున్నాడు, ఇప్పటికే అప్పులు తెచ్చి వడ్డీలు కట్టడం జరిగిందని అన్నారు తన బెదిరింపులకు భయపడి ఎంత కట్టాలి సార్ వన్ టైం సెటిల్మెంట్ చేయండి ఎంత కట్టాలి చెప్పండి సార్ అంటే 3 లక్షల 361 కట్టండి మీ లోన్ పూర్తవుతుంది అని అంటున్నారు దీంతో నేను బయట వ్యక్తులతో 3 లక్షల రూపాయలు అప్పుగా తెచ్చి బ్యాంకు మేనేజర్ గారికి చెల్లించాను కానీ ఇంకా 1,20,000 రసీదులు ఇచ్చి . మిగతా డబ్బులకు



రసీదులు ఇవ్వకుండా వేధిస్తున్నాడు అడిగితే నాకు ఇవ్వలేదు ఏం చేసుకుంటావో అని మానసిక శోభకు గురి చేస్తున్నాడు, షూరిటీగా ఉన్న భూమిని వేళ్ళమేస్తానని బహిరంగంగా బెదిరిస్తున్నాడు అని అన్నారు, నన్ను ఇబ్బందులకు గురి చేస్తున్న డిసిసి బ్యాంకు మేనేజర్ మీద పూర్తిస్థా విచారణ చేసి నాకు న్యాయం చేయాలని కలెక్టర్ ని వేడుకోవడం జరిగింది

# దోరేపల్లి గ్రామంలో కాడాప్రత్యేక నిధులతో నూతన బోర్ ఏర్పాటు



**మద్దూరు మండల ప్రతినిధి ప్రజాజ్యోతి మే04:**

నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలోని దోరేపల్లి గ్రామంలో కడా ప్రత్యేక నిధులతో నూతన బోర్వెల్ ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో 3, 4 వార్డుల పరిధిలోని మల్లికార్జున స్వామి దేవాలయం సమీపంలో బోర్ వేసి కొత్త మోటార్ను అమర్చారు.బోర్వెల్లో నీరు పుష్కలంగా రావడంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ బోర్వెల్ వల్ల స్థానికులకు తాగునీటి సమస్య కొంతవరకు తీరనుందని ఆశాభావం వ్యక్తమవుతోంది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కె. నవిత అశోక్ గౌడ్, ఉపసర్పంచ్ కే. నరేష్ గౌడ్, వార్డు సభ్యులు తిరుమలేష్, హనుమంతు, గ్రామ అధ్యక్షుడు రామకృష్ణ చారి, పార్టీ కార్యకర్తలు మౌలానా, బసంత్ రెడ్డి, మల్లప్పతో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# పదవ బెటాలియన్ లో పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా సన్మానం





**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మే 04:**

సోమవారం రోజు ఎర్రవల్లి మండల కేంద్రం లో 10వ బెటాలియన్లోని సాయుధ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్లో పదవ తరగతి విద్యార్థుల కోసం సక్సెస్ మీట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో పదో తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులను మరియు 500కు పైగా మార్కులు సాధించిన 13 మంది విద్యార్థి విద్యార్థినులను ప్రత్యేకంగా ఆహ్వానించి సత్కరించారు.ఈ కార్యక్రమంలోబెటాలియన్ కమాండెంట్ ఎం. జయరాజు పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,విద్యార్థులు ఇక్కడితో ఆగకుండా భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. అలాగే తల్లిదండ్రులపై అనవసర ఆర్థిక భారం మోపకుండా చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచి విద్యను అభ్యసిస్తూ తమ లక్ష్యాలను చేరుకోవాలని ఈ అకాడమిక్ సంవత్సరంలో ఈ పాఠశాల గొప్ప ఫలితాలు సాధించింది విద్యార్థి ఎన్. ధనుష్ 564 మార్కులు సాధించి స్కూల్ టాపర్గా నిలవడమే కాకుండా మండల్ స్థాయిలో కూడా మొదటి స్థానం సాధించాడు. అదేవిధంగా ఈ పాఠశాల 100% ఉత్తీర్ణత సాధించడం విశేషం.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో మరింత ఉత్తేజం నింపి, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి ప్రేరణ కల్పించబడింది.ఈ కార్యక్రమంలో భాగంగా అసిస్టెంట్ కమాండెంట్ పార్థసారథి రెడ్డి,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు నరసింహారాజు, శ్రీనివాసులు,రాజేశం, బెటాలియన్ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మణ్ మరియు ప్రిన్సిపాల్ షేక్షావల్లి, స్కూల్ ఇన్చార్జి ప్రసన్న కుమార్,వెంకట్ రెడ్డి ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# ప్రజావాణికి 19 ఫిర్యాదులు



**నారాయణపేట ప్రతినిధి మే 04 ప్రజా జ్యోతి**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను అధికారులకు సూచించారు. సోమవారం ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి. హాజరయ్యారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలను అదనపు కలెక్టర్ కు సమర్పించగా, ప్రజల ఫిర్యాదులను సమస్యలను సావధానంగా విన్న అదనపు కలెక్టర్ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 19 ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# డివిజనల్ సాయి ప్రజావాణి కార్యక్రమం

**నారాయణపేట ప్రతినిధి మే 04 ప్రజా జ్యోతి**

ఈరోజు నుండి జిల్లా కలెక్టర్ మరియు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నారాయణపేట డివిజన్ సాయి ప్రజావాణి కార్యక్రమం ఆర్డిఓ కార్యాలయం నారాయణపేట నందు ఆర్డిఓగారి యొక్క నేతృత్వంలో అన్ని డిపార్ట్మెంట్ల డివిజనల్ అధికారుల తోటి ప్రారంభమైందిఇట్టి కార్యక్రమానికి అన్ని డిపార్ట్మెంట్ డివిజనల్ స్థాయి అధికారులతో పాటు ఆర్డిఓ కార్యాలయం సిబ్బంది కూడా పాల్గొనడం జరిగిందిఈరోజు ప్రజావాణిలో మొత్తం ఆరు 6 దరఖాస్తులు వివిధ సమస్యల మీద తీసుకోవడం జరిగింది వాటిని వెంటనే సి జి జి ఆన్లైన్ ప్రోటల్ ద్వారా సంబంధిత డిపార్ట్మెంట్లకు వాటిని ఆన్లైన్ ద్వారా ఫార్వర్డ్ చేసి వెంటనే వాటిని విచారణ చేసి నివేదిక సమర్పించమని సంబందించిన డిపార్ట్మెంట్ కు తెలియజేయడం జరిగింది



# ఇందిరమ్మ ఇళ్ల వేగం పెంచండి

**-- పెండింగ్ దరఖాస్తుల క్లియరెన్స్పై కలెక్టర్ ఆదేశాలు**

**- భూభారతి, డబుల్ బెడ్రూమ్ ఇళ్ల కేటాయింపులపై సమగ్ర సమీక్ష**

**మహబూబ్నగర్, మే 5 (ప్రజా జ్యోతి బ్యూరో):**

జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిని వేగవంతం చేయడంతో పాటు మంజూరైన ప్రతి ఇల్లు వెంటనే గ్రౌండింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. భూభారతి పెండింగ్ దరఖాస్తులను కూడా అత్యవసరంగా పరిష్కరించాలని సూచించారు.

సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల తహసీల్దార్లు, ఎం.పి.డి.ఓలతో సమావేశం నిర్వహించి భూభారతి ఫైళ్లు, ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్రూమ్ ఇళ్ల కేటాయింపులపై సమీక్ష చేపట్టారు. మండలాల్లో పెండింగ్లో ఉన్న భూభారతి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించి నివేదిక సమర్పించాలని ఆదేశించిన కలెక్టర్, ముఖ్యంగా మిడ్జిల్, రాజాపూర్, నవాబ్పేట్, బాలానగర్, మహబూబ్నగర్ అర్బన్ మండలాల్లో 100కు పైగా దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని గుర్తించి వెంటనే క్లియర్ చేయాలని పేర్కొన్నారు.

**ఇందిరమ్మ ఇళ్లపై ప్రత్యేక దృష్టి**

ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై ప్రత్యేక సమీక్ష నిర్వహించిన కలెక్టర్, ప్రతి మండలంలో పూర్తి అయిన ఇళ్లు, నిర్మాణంలో ఉన్నవి, చెల్లింపులకు పెండింగ్లో ఉన్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. మంజూరైన ఇళ్లను వెంటనే గ్రౌండింగ్ చేయాలని, పూర్తయిన ఇళ్ల బిల్లులను ఆలస్యం లేకుండా చెల్లించాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన సమస్యలు ఉంటే స్థానిక ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకుని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. దేవరకద్ర, గండీడ్, హన్వాడ, మహబూబ్నగర్ రూరల్ మండలాల్లో ఇళ్ల పనులు వెనుకబడి ఉన్నాయని గుర్తించి వేగవంతం చేయాలని ఆదేశించారు.ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక కొరత నివారణకు హన్వాడ మండలంలో మూడు సాండ్ రీచ్లు ప్రారంభించినట్లు తెలిపారు. గుండ్యాల్, మునిమోక్షం, వేపూర్ ప్రాంతాల నుంచి ఆన్లైన్ ఇసుక కేటాయింపులు తక్షణమే ప్రారంభించాలని తహసీల్దార్లను ఆదేశించారు.

**డబుల్ బెడ్రూమ్ ఇళ్ల కేటాయింపులపై ఆదేశాలు**

గ్రామాల్లో అర్హులైన పేదలకు డబుల్ బెడ్రూమ్ ఇళ్ల కేటాయింపుపై కూడా కలెక్టర్ సమీక్షించారు. భూత్పూర్, మూసాపేట్, చిన్నచింతకుంట, దేవరకద్ర, కౌకుంట్ల, జడ్చర్ల, మిడ్జిల్ మండలాల్లో నిర్మాణం పూర్తయిన అనేక ఇళ్లు ఇంకా కేటాయించకుండా ఉన్నాయని గుర్తించారు. అర్హుల జాబితాను సిద్ధం చేసి, స్థానిక ప్రజాప్రతినిధులతో సంప్రదించి వెంటనే కేటాయింపులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, ఆర్డీఓ నవీన్, పీడీ హౌసింగ్ వెంకట ఉపేందర్ రెడ్డి, ఎం.పి.డి.ఓలు, తహసీల్దార్లు తదితర అధికారులు పాల్గొన్నారు.



# బెంగాల్‌లో బీజేపీ ప్రభంజనం

### నర్వలో బిజెపి ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు



**నర్వమే 4 ప్రజాజ్యోతి**

బెంగాల్ రాష్ట్రంలోమమతా బెనర్జీ అరాచక పాలన నుంచి బెంగాల్ రాష్ట్రానికి విముక్తి కలిగిందని, రాబోయే రోజులల్లో తెలంగాణ రాష్ట్రంలో కాషాయం జెండా ఎగురుడం ఖాయమని బిజెపి రాష్ట్ర నాయకులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి తెలిపారు. దేశంలోని మూడు రాష్ట్రాల్లో బీజేపీ స్పష్టమైన మెజారిటీ సాధించిందని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బెంగాల్ లో బీజేపీ చరిత్ర సృష్టించిందన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మూడు రాష్ట్రాల్లో ఎగ్జిట్ పోల్స్ ఊహించిన దానికంటే భారీ సీట్లు కైవసం చేసుకొని బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుందని పేర్కొన్నారు. ఈ ఎన్నికల ద్వారా ప్రజలు అభివృద్ధిని, పారదర్శకతను, భద్రతను కోరుకుంటున్నారని మరోసారి నిరూపించారన్నారు. ప్రధానంగా బెంగాల్ ప్రజలు భయం, అవినీతి, అశాంతి పై తిరుగుబాటు చేశారని స్పష్టం చేశారు. మోడీ సారథ్యంలో ప్రజల విశ్వాసాన్ని బెంగాల్ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని తెలిపారు. ఈ తీర్పుతో దేశ రాజకీయాలకు కొత్త దిశను చూపుతోందని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలోనూ మార్పు ఖాయమని స్పష్టం చేశారు. ప్రస్తుత ఫలితాలు చూస్తే ఇది కేవలం ఓటింగ్ కాదని..ప్రజల ఆలోచన విధానం మారుతుందనడానికి సంకేతమన్నారు. ఇక కాంగ్రెస్ మూడు రాష్ట్రాల్లోనూ ఉనికి కోల్పోయిందని తెలిపారు. అస్సాంలో, పుదుచ్చేరిలో మరోసారి బీజేపీకి ప్రజలు పట్టం కట్టారన్నారు. అభివృద్ధి దిశగా ప్రభుత్వాన్ని నడిపిస్తుండటంతో మళ్లీ బీజేపీని ఆశీర్వదించిన ప్రజలకు అభినందనలు తెలిపారు, ఈ సందర్భంగా మండల కేంద్రంలో మండల బిజెపి ఆధ్వర్యంలో సంబరాల నిర్వహించి బాణాసంచ పేల్చారు, ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు టి అజిత సింహారెడ్డి, నాయకులు డాక్టర్ వెంకటేశ్వరరావు పెద్దింటి ఆంజనేయులు, విజయ్, తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి

**- నేటి ప్రజావాణికి 35 ఫిర్యాదులు**

**- అదనపు కలెక్టర్ అమరేందర్**





**నాగర్ కర్నూల్ మే 4 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

ప్రజావాణిలో స్వీకరించినదరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ, జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అమరేందర్ అధికారులకు సూచించారు. నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ తో కలిసి అదనపు కలెక్టర్ అమరేందర్ ప్రజల నుంచి 35, అర్జీలు స్వీకరించారు.అదనపు కలెక్టరు మాట్లాడుతూ. ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అదనపు కలెక్టరు తెలిపారు.. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ విభాగాల సూపరింటెండెంట్ అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 99 రోజుల కార్యక్రమంలో వేగంగా వైద్య చర్యలు

**- వడదెబ్బ నివారణ, క్షయ నిర్ధారణ, దోమల నివారణపై దృష్టి**

**- జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు, వైద్య పరీక్షలు నిర్వహణ**



**మహబూబ్‌నగర్, మే 4 (ప్రజా జ్యోతి బ్యూరో ):**

"ప్రజా పాలనా-ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పలు ఆరోగ్య కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించారు. వడదెబ్బ నివారణ చర్యలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రజలకు, ముఖ్యంగా 194 మంది ఉపాధి హామీ పథకం కూలీలకు అవగాహన కల్పించారు. వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు వివరించడంతో పాటు 2,126 ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.

**క్షయ నిర్ధారణ కార్యక్రమం**

రాజాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కుచెరికల్, కేతిరెడ్డిపల్లి గ్రామాల్లో క్షయ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. మొత్తం 143 మందికి ఎక్స్-రేలు, 4 మందికి తెమడ పరీక్షలు నిర్వహించగా, ఒకరికి క్షయ వ్యాధి నిర్ధారణ అయింది. దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణ పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాలు మరియు పట్టణ ప్రాంతాల్లో ఇంటింటి సర్వే నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. మొత్తం 659 ఇళ్లను సందర్శించి నీటి నిల్వలను పరిశీలించగా, 2 ఇళ్లలో లార్వా గుర్తించి వెంటనే నిర్మూలన చర్యలు చేపట్టారు. అదేవిధంగా జ్వరం లక్షణాలు ఉన్న 4 మందిని గుర్తించి రక్త పరీక్షలు నిర్వహించి, తగిన చికిత్స అందించారు. జిల్లా వ్యాప్తంగా ప్రజారోగ్య పరిరక్షణకు ఈ కార్యక్రమాలు కీలకంగా కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు.

## దివ్యాంగులు, వయోవృద్ధుల కోసం ప్రత్యేక ప్రజావాణి

**- ప్రతి నెల మొదటి బుధవారం నిర్వహణ**

**- అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో అందుబాటులోకి సేవలు**



**మహబూబ్‌నగర్, మే 4 (ప్రజా జ్యోతి బ్యూరో):**

జిల్లాలోని దివ్యాంగులు, వయోవృద్ధుల సౌలభ్యం కోసం ప్రతి నెల మొదటి బుధవారం ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు.మహబూబ్‌నగర్ అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు ఈ ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా దివ్యాంగులు, వయోవృద్ధులు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. జిల్లాలోని అర్హులైన అందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

# డివిజన్ స్థాయి ప్రజావాణి ప్రారంభం

**- ప్రజలకు దగ్గరలోనే సమస్యల పరిష్కారం**

**- ఆర్.డి.ఓ కార్యాలయంలో ప్రతి సోమవారం అర్జీల స్వీకరణ**

**మహబూబ్‌నగర్, మే 4 (ప్రజా జ్యోతి బ్యూరో):**

ప్రజల సమస్యలను స్థానిక స్థాయిలోనే పరిష్కరించే లక్ష్యంతో మహబూబ్‌నగర్ పట్టణంలోని రెవెన్యూ డివిజన్ కార్యాలయం (ఆర్.డి.ఓ)లో డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సోమవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలకు మరింత చేరువ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు ఆర్.డి.ఓ కార్యాలయంలో కూడా డివిజన్ స్థాయి ప్రజావాణి నిర్వహించి ప్రజల అర్జీలను స్వీకరిస్తామని వెల్లడించారు.

ఇప్పటివరకు ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం దూరంగా ఉన్న కలెక్టర్ కార్యాలయానికి రావాల్సి వచ్చేదని, ఇకపై తమకు సమీపంలో ఉన్న ఆర్.డి.ఓ కార్యాలయంలోనే దరఖాస్తులు సమర్పించే అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు.

డివిజన్ స్థాయి ప్రజావాణికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరై అర్జీలను స్వీకరించి, నిర్ణీత కాలంలో సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అర్జీదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, నీడ, కూర్చునేందుకు కుర్చీలు వంటి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ నవీన్, మహబూబ్‌నగర్ అర్బన్ తహసీల్దార్ ఘన్సిరాం, మున్సిపల్, విద్య, వైద్య శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# చిన్నంబావిలో హోరెత్తిన విజయ సంబరాలు

## టీవీకే గెలుపుతో దళిత సంఘాల్లో సంబరాలు



**చిన్నంబావి, మే 4 (ప్రజా జ్యోతి)**

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే పార్టీ సాధించిన విజయాన్ని పురస్కరించుకుని చిన్నంబావి మండల కేంద్రంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మాదిగ హక్కుల పోరాట సమితి (ఎంఆర్‌పీఎస్), స్వేరోస్, పలు దళిత సంఘాల నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు కలిసి కేక్ కట్ చేసి, పరస్పరం తినిపించుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. "వెట్రి నమదే! విజయం మనదే!" అనే నినాదాలతో చౌరస్తా టపాసుల హోరు.. దళిత సంఘాల ఆనందోత్సాహం వేడుకలు హోరెత్తాయి. యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమానికి ఉత్సాహాన్ని జోడించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ, "దళపతి విజయ్ ప్రకటించిన 'పిరప్పొక్కుం ఎల్లా ఉయిరుక్కుం' అనే నినాదం సమానత్వానికి, సామాజిక న్యాయానికి ప్రతీక. అణగారిన వర్గాల ఆత్మగౌరవ పరిరక్షణకు, రాజ్యాంగబద్ధ హక్కుల సాధనకు టీవీకే పార్టీ కట్టుబడి ఉందనే నమ్మకం మాకు ఉంది" అని పేర్కొన్నారు. ఈ విజయం దేశవ్యాప్తంగా సామాజిక న్యాయం కోసం పోరాటాలకు ప్రేరణగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ చిన్నంబావి మండల అధ్యక్షుడు దేవని రమేష్ మాదిగ, స్వేరోస్ మండల అధ్యక్షుడు కేతపాగ మధు, చిన్నంబావి మండల మాజీ సర్పంచ్ రంజిత్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు సులిగిరి శ్రీనివాసులు మాదిగ, ఎమ్మార్పీఎస్ బెక్కెం గ్రామ అధ్యక్షుడు డి.ఎన్. సహదేవ్ మాదిగ అలాగే స్వేరోస్ నాయకులు రవి, వంగూరు సురేష్, కేతపాగ శివ, సుధాకర్, తిరుపతయ్య, గోపాల్, వై. స్వామి, ఉప సర్పంచ్ బిచ్చన్న, పెరుమాళ్ళ వెంకటేష్, బోరెల్లి రవి, సీ. ప్రవీణ్ కుమార్, శివ కృష్ణ, పి. హరికృష్ణ, శంకర్ తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# పంట మార్పిడితో నేల ఆరోగ్యం కాపాడాలి

**- రైతులకు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పిలుపు**

**- రైతు వారోత్సవాల్లో శాస్త్రవేత్తల అవగాహన... ఆధునిక పద్ధతులపై దృష్టి**



**మహబూబ్‌నగర్, మే 4 (ప్రజా జ్యోతి బ్యూరో):**

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న రైతు వారోత్సవాల్లో భాగంగా చిన్నచింతకుంట మండలం వడ్డెమాన్ గ్రామంలోని రైతు వేదికలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పంట మార్పిడి ద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని రైతులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు సూచించిన పద్ధతులను అనుసరిస్తూ పంటల సాగు చేయాలని, ఆధునిక వ్యవసాయ విధానాలు అవలంబించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దేవరకద్ర నియోజకవర్గంలో కొనుగోలు కేంద్రాలను ముందస్తుగా ఏర్పాటు చేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని, రైతులు పండించిన ప్రతి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని భరోసా ఇచ్చారు.

### శాస్త్రవేత్తల సూచనలు

జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకటేష్ మాట్లాడుతూ, హెచ్‌టీ బీటీ పత్తి విత్తనాలు వాడకూడదని, యూరియా వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించుకుని, ఫలితాల ఆధారంగా ఎరువులు వాడాలని తెలిపారు. విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో రసీదులు తప్పకుండా తీసుకోవాలని సూచించారు.

వానాకాలంలో ఆర్ఎన్ఆర్-15048, బీపీటీ-5204, కేఎన్ఎం-1638, హెచ్ ఎం టి, డబ్లుజిఎల్ -962 వంటి రకాలను, యాసంగిలో తెలంగాణ సోన, ఐఆర్-64, ఎంటియు-1010 వంటి రకాలను సాగు చేయాలని సూచించారు. తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డా. పి. అర్చన మాట్లాడుతూ, తక్కువ యూరియా వాడకంతో సాగు ఖర్చు తగ్గించడంతో పాటు నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. అవసరానికి మించి రసాయనాల వినియోగాన్ని తగ్గించి సేంద్రీయ పద్ధతులను ప్రోత్సహించాలని సూచించారు. శాస్త్రవేత్త డా. కే. కల్యాణి మట్టి నమూనాలు సేకరణ విధానం, సాయిల్ హెల్త్ కార్డ్ వినియోగంపై రైతులకు వివరించారు.

ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజేశ్ ఖన్నా, ఎంపీడీఓ లక్ష్మీ నర్సిములు, గ్రామ సర్పంచ్ ఈశ్వర్ సింగ్, సంబంధిత అధికారులు, సుమారు 100 మంది రైతులు పాల్గొన్నారు.

# పశువుల అక్రమ రవాణాపై నిఘా

**- చట్టాన్ని చేతిలోకి తీసుకుంటే చర్యలు తప్పవు**

**- శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ లేదని టౌన్ ఇన్స్పెక్టర్ హెచ్చరిక**

మహబూబ్‌నగర్, మే 4 (ప్రజా జ్యోతి బ్యూరో): జిల్లాలో పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు కఠిన చర్యలు చేపడుతున్నట్లు జడ్చర్ల టౌన్ ఇన్స్పెక్టర్ కమలాకర్ తెలిపారు. జిల్లా ఎస్పీ దరా శ్రీవత్ జానకి ఆదేశాల మేరకు జడ్చర్ల టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా బజరంగ్ దళ్, గోసంరక్షణ సమితి, విహెచ్పి సభ్యులతో సమావేశం నిర్వహించి, పశువుల అక్రమ రవాణాపై చట్టపరమైన నిబంధనలు, జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. పశువులను అక్రమంగా రవాణా చేయడం చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని స్పష్టం చేస్తూ, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. గోసంరక్షణ పేరుతో ఎవరూ చట్టాన్ని చేతిలోకి తీసుకోవద్దని, అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతలను కాపాడుతూ సామాజిక సామరస్యాన్ని పరిరక్షించడంలో పోలీస్ శాఖ కట్టుబడి పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు.




# ప్రజావాణి దరఖాస్తులకు తక్షణ పరిష్కారం

**- పెండింగ్‌కు చోటు లేకూడదు**

**-ఒకే రోజులో 116 వినతులు స్వీకరణ...**

**- కారుణ్య నియామకాల ఖాళీలపై ప్రత్యేక ఆదేశాలు**



**మహబూబ్‌నగర్, మే 4 (ప్రజా జ్యోతి బ్యూరో):**

ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను కట్టుదిట్టంగా ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత కాలంలో పరిష్కరించాలన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ఖుష్బూ గుప్తా, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జీదారుల సమస్యలను శ్రద్ధగా విన్న కలెక్టర్, వాటి పరిష్కారానికి జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తుందని భరోసా ఇచ్చారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను అధికారులు నిశితంగా పరిశీలించి, సమస్యను సరిగ్గా అర్థం చేసుకుని తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీరాజ్, జిల్లా సంక్షేమం, భూ-సర్వే రికార్డులు, గృహ నిర్మాణం, రోడ్డు రవాణా, పోలీస్, విద్య, వైద్యం, గ్రామీణ అభివృద్ధి తదితర శాఖలకు సంబంధించిన మొత్తం 116 వినతులను నమోదు చేశారు.

### కారుణ్య నియామకాలపై స్పష్టమైన ఆదేశాలు

ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించిన కలెక్టర్, కారుణ్య నియామకాలకు సంబంధించిన ఖాళీ పోస్టుల వివరాలను మే 10లోపు సమర్పించాలని ఆదేశించారు.

ప్రతి శాఖలో ఉన్న ఆఫీస్ సబార్డినేట్, రికార్డ్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ ఖాళీలను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కేటగిరీల రోస్టర్ ప్రకారం సిద్ధం చేసి, నిర్ణీత ఫార్మాట్‌లో కలెక్టర్ కార్యాలయానికి పంపాలని పేర్కొన్నారు. ఉద్యోగంలో ఉన్నవారు అనుకోని కారణాల వల్ల మరణించినప్పుడు వారి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం కారుణ్య నియామకాల ద్వారా ఒకరికి ఉద్యోగం కల్పిస్తున్నదని, దీనిని ప్రతి అధికారి మానవత్వంతో పరిగణించాలని సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, డి.ఆర్.ఓ రాంరెడ్డి, డి.ఆర్.డి.ఓ నర్సింహులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పి

**నాగర్ కర్నూల్ మే 4 (ప్రజా జ్యోతి):**

నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ డా.సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు సూచనలు చేశారు. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి వచ్చిన 10 అర్జీలలో భూమికి సంబంధించిన అర్జీలు 05, తగు న్యాయం సంబంధించిన అర్జీలు 05 స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల యొక్క ఎస్.ఐ మరియు సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని తెలియపరిచి పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.

